## ఎడ్ల బండ్లకి దారివ్వండి రైల్వే అధికారులను కోరిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల మే 1 (వుదయం ప్రతినిధి) గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలో రైతులు తమ వ్యవసాయ భూములలోకి రైతులు వెళ్ళడానికి రైల్వే అధికారులు నిరాకరించడంతో రైతులు స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని ఆశ్రహించడం జరిగింది. ఈ విషయమై ఎమ్మెల్యే జాంపల్లి గ్రామాన్ని చేరుకొని రైల్వే ట్రాక్ ను పరిశీలించి, రైల్వే ట్రాక్ వెంబడి దాదాపు రెండు వేల ఎకరాల వ్యవసాయ క్షేత్రలకు రైతులు తమ ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో వెళ్ళడాన్ని రైల్వే అధికారులు నిరకరించడం సరైంది కాదని రైల్వే ఉన్నత అధికారులతో మాట్లాడి రైతుల పట్ల న్యాయంగా వ్యవహారించాలని రైతులను తమ వ్యవసాయ క్షేత్రాకు వెళ్ళడానికి ఎటువంటి ఆటంకాలు చేయవద్దని కోరారు. రైల్వే అధికారులు స్పందిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండ ప్రత్యేక దారిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, జాంపల్లి గ్రామస్తులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# దుద్దెడ అభ్యుదయ యూత్ నూతన కమిటీ ఎన్నిక



న్యూస్ కొండపాకమే 01 (వుదయం ప్రతినిధి) మండల పరిధిలోని దుద్దెడ గ్రామ అభ్యుదయ యూత్ గౌరవ అధ్యక్షులు,తాజా మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గౌడ్, చిలుముల రామ్మోహన్ ఇరువురి ఆధ్వర్యంలో గురువారం రోజు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతన అధ్యక్షులుగా బింగి వేణు,ప్రధాన కార్యదర్శిగా నర్ర సాయి యాదవ్, ఉపాధ్యక్షులుగా కొంక శ్రీనివాస్, కోశాధికారిగా కోణం చంద్రం, కార్యదర్శులుగా గాడి పల్లి శ్రీనివాస్, పంజ చిరంజీవి, కార్యవర్గ సభ్యులుగా గాజులపాటి రాజు, నర్ర అమరేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం లో ముందుంటామని తెలిపారు. తమ పై నమ్మకం ఉంచి మమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అరెపల్లి రమేష్, మోత్కు శ్రీనివాస్, ఆరేపల్లి ఆంజనేయులు, క్యాతం బాలకిషన్, అరెపల్లి నాగరాజు, వల్లకాటి నాగరాజు, పంజా కుమార్, కొంక చందు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ అశ్వరావుపేట మండల సమితి ఆధ్వర్యంలో
### -ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం




మే 1 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి): ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా అశ్వరావుపేట సిపిఐ, ఏఐటియుసి మండల సమితి ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.సిపిఐ కార్యకర్తలు,నాయకులు,అభిమానులు మరియు ఏఐటియుసి కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సయ్యద్ మియాజాని భవన్ వద్ద ఏఐటియుసి జెండాను ఆవిష్కరించి భారీ ర్యాలీగా సిపిఐ ఆఫీసు నుండి మొదలుకొని మొదలుకొని బస్టాండ్ సెంటర్ మీదుగా అశ్వరావుపేట పట్టణం మొత్తం తిరుగుతూ ఏఐటియుసి యూనియన్ అడ్డాలు (లారీ వర్కర్స్ యూనియన్,ఆటో యూనియన్, చికెన్ మటన్ వర్కర్స్ యూనియన్, ట్రాలీ ఆటో యూనియన్, కార్ యూనియన్, మెకానిక్ వర్కర్స్ యూనియన్) వద్ద ఏఐటియుసి జెండా ను ఆవిష్కరిస్తూ భారీ ర్యాలీగా సయ్యద్ మియాజాని భవన్ (సిపిఐ పార్టీ ఆఫీస్) వద్ద ర్యాలీని ముగించడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాలలో (వినాయకపురం వాసుపాక ఉ సిర్లగూడం,తిరుమలగుంట, గుమ్మడవల్లి, దురదపాడు, కుర్రోడు పంపు, నారాయణపురం, జగన్నాధపురం, కంభంపాడు, మల్లయ్య గూడం,దిబ్బ గూడెం, తాటినాగుల గుంపు, కోర్స గూడెం) లో ముందుగా సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో శాఖా కార్యదర్శుల సమక్షంలో సిపిఐ, ఏఐటియుసి జెండాలను ఆవిష్కరించి మండలంలోని అన్ని గ్రామాల సిపిఐ, ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు ఈ భారీ ర్యాలీలో పాల్గొనడం జరిగింది. సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం (మే డే) 1986లో అమెరికాలోని చికాగోలో ఆవిర్భవించింది అనీ,ఎన్నో కష్టాలను, కన్నీళ్లను అనుభవించిన కార్మికుల రక్తం నుండి పుట్టిందని, ఇప్పటికి 139 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఆయన అన్నారు. 1920లో మొట్టమొదటిసారిగా భారతదేశంలో మే డే ను నిర్వహించడం జరిగిందని, అప్పటినుండి 106 సంవత్సరాలుగా కార్మికుల సమస్యలపై పోరాటాలు జరుగుతూనే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఐఐటీయూసీ,ఎర్రజెండాను ఎవరు తయారు చేయలేదని ఆ ఎర్రజెండా . కార్మిక శక్తులన్నీ ఏకమై తీవ్ర స్థాయిలో ఉద్యమించి కార్మిక హక్కులను సాధించుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఏఐటియుసి నాయకులు, కార్మికులు ఐక్యతతో కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ అశ్వరావుపేట మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం, సిపిఐ అశ్వరావుపేట మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, సిపిఐ సీనియర్ నాయకులు సయ్యద్ జైన్లావుద్దిన్,సిపిఐ అశ్వరావుపేట టౌన్ సెక్రటరీ నూకవరపు విజయకాంత్,ఏఐటియుసి మండల కార్యదర్శి పటాన్ జలాల్, ఏఐటియుసి రాష్ట్ర సమితి సమితి సభ్యులు అబ్బాస్,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిలు సయ్యద్ జాకీర్, జక్కం బలరాం, జోగిరాజు, ఏఐటియుసి నాయకులు దోమల అనిల్,ముత్తు, చెన్నారావు, షేక్ సైదా, రహమతుల్లా,గిరిజన సంఘం నాయకులు వగ్గెల అర్జునరావు,మహిళా సంఘం నాయకులు చీపుర్ల సత్యవతి,షేక్ రిజ్వానా, షేక్ దిల్షాద్, చింగారు లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్ద సూర్య కుమారి, షేక్ రసూల్ బి, కనితి శ్రావణి, పాలవలస రోహిణి,సజ్జ శ్రీను, యువజన సంఘం నాయకులు కలపాల రమేష్, సిపిఐ నాయకులు మున్నా,దూలం పోసి,మరియు సిపిఐ పార్టీ శ్రేణులు, ఏఐటియుసి కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ ఉమాశ్రీ



జన్నారం, మే 1(వుదయం విలేకరి) టీబీ వ్యాధిగ్రస్తులు అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీ కోరారు.జాతీయ క్షయ నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆమె తెలిపారు. జిల్లా వైద్యాధికారుల సూచన మేరకు గురువారం రోజున జన్నారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 35 మందికి టీబీ పరీక్షలు నిర్వహించగా అందులో ఐదుగురికి టీబీ పాజిటివ్ ఉన్నట్లు గుర్తించామని వారికి అవసరమైన మందులు అందజేసి తగిన సూచనలు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎస్ సురేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఉద్యోగుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి



మే 1 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ ఉద్యోగుల జేపీసీ పిలుపుమేరకు మూడు నెలల పెండింగ్ జీతాలు మరియు 2004 ఫిబ్రవరి 2న గౌరవ మంత్రి సీతక్క ప్రకటించిన పేస్కేలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, రెండవ రోజు పెన్డౌన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా జేపీసీ అధ్యక్షులు వేముల సుధాకర్ రావు ఏపీవో,భద్రాది జిల్లా కంప్యూటర్ సంఘం అధ్యక్షులు మరియు జేపీసీ కోశాధికారి జిడిఆర్ పట్నాయక్, కంప్యూటర్ ఆపరేటర్ కే సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ పి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటిసి.



ఖానాపురం మే 1 (వుదయం ప్రతినిధి) మండలంలోని చిలకమ్మనగర్ గ్రామానికి చెందిన బోడ రామచంద్రుసీత దంపతుల కుమారుని వివాహానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ జడ్పీటిసి బత్తిని స్వప్నశ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య హాజరై నూతన వధూవరులు బోడ శ్రీనుజమునలపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ రాజు, బానోత్ సురేష్, బానోత్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని చిత్రపటానికి పూలమాల చేసిన మాజీ ఎంపీపీ.



ఖానాపురం మే 1 (వుదయం ప్రతినిధి) మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మారబోయిన శ్రీను ఇటీవలే మృతి చెందగా మృతుని చిత్రపటానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ పూలమాలవేసి నివాళు లర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పై%శీ%డ్ల యాదగిరి, మాజీ సర్పంచ్ లావుడియా రమేష్, సొసైటీ మాజీ డైరెక్టర్ భూషపోయిన రాజు, నాయకులు గుగులోతు బాలునాయక్, గొంది నరసయ్య, మక్కా వెంకన్న, మేకల శ్రీను, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం అందజేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే



ఖానాపూర్, మే 1(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,ఉట్నూర్ మండలంలోని బిర్సాయిపేట్ గ్రామానికి చెందిన ముడుగు లక్ష్మీ గత కొంత కాలంగా క్యాన్సర్ బారిన పడి బాధపడుతున్నారు.విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గురువారం రోజున ఆమెను పరామర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకంలో మొదటి విడతలో ఇండ్లు ఇస్తామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనవంతుగా బాధితురాలికి ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి మే 1 (వుదయం ప్రతినిధి):మండలం మొరిపిరాల, గ్రామానికి చెందిన.ఆశ వర్కర్ పెండోట నాగమణి – శ్రీనివాస్ కూతురు యశస్విక – మణికంత చారీ వివాహం రెడ్డి గార్డెన్స్ లో , తిర్మాలయపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వశపాక కుమారస్వామి కుమారుడు అనిల్ నిత్య నందనం ఫ్యాక్స్ గార్డెన్లో రిసెప్షన్ జరుగగా ఈ వివాహ వేడుకలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, తాళ్లపల్లి సంతోష్, సిలువేరు సాయి గౌడ్, అయిత రామచందర్, పోలేపాక బిక్షపతి పార్టీ నాయకులు, స్థానిక నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఎం ఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు




బెల్లంపల్లి, మే1 (వుదయం ప్రతినిధి) కార్మికలోకం సాగించిన ఐక్య పోరాటాలతో దక్కిన ఫలితానికి మేడే ప్రతి రూపమని శ్రీ రాంపూర్ ఓపెన్ కాస్టు పిట్ సెక్రటరీ నామాల శ్రీనివాస్ అన్నారు. ప్రచంచ కార్మిక దినోత్సవం సందర్భంగా హెచ్ ఎం ఎస్ జెండాను గని ఆవరణలో జెండా ఎగురవేశారు. కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . కార్మికులు కలిసికట్టుగా ఐక్యపోరాటాలు చేసి హక్కుల పునరుద్ధరణ కోసం మేడే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. హక్కుల సాధనకు పోరాడిన కార్మికుల శ్రమను గౌరవిద్దామని అన్నారు. కార్మికులకు కర్షకులకు 139వ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా నాయకులు నోముల బాలయ్య. మందపల్లి శ్రీనివాస్ సెంట్రల్ నాయకులు. బోనాల శ్రీనివాస్. కంబాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు మే డే శుభాకాంక్షలు లేబర్ కోడ్ పట్ల కార్మిక లోకం అప్రమత్తంగా ఉండాలి

-ఎల్ ఐ సి ప్రధాన కార్యదర్శి బి. రంగారావు



గద్వాల మే 1 (వుదయం ప్రతినిధి) గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ఆవరణలో మేడే సందర్భంగా మేడే జెండాను ఆవిష్కరించారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు ఎల్ఐసి ప్రధాన కార్యదర్శి బి రంగారావు మేడే శుభాకాంక్షలు తెలిపారు. మే డే స్ఫూర్తితో హక్కులు నిలబెట్టుకోవడం కోసం అదనపు సౌకర్యాల కోసం మరింత ఉధృతంగా ఐక్య పోరాటాలు చేయడమే మన ముందున్న కర్తవ్యం. భారత రాజ్యాంగం కల్పిస్తున్న ప్రాథమిక హక్కులు, ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయి. ప్రధానంగా రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు, పని హక్కు, సమిష్టి తత్వం నీరుగారుస్తున్నది. కార్మిక వర్గంలో చీలుకలు తీసుకువచ్చి పెట్టుబడి దారులకు ప్రయోజనం కల్పిస్తున్నాయి కేంద్ర ప్రభుత్వాలు. ఆనాడు 1986 మే 1 నుండి 4వ తారీఖు వరకు చికాగో నగరాన ఎనిమిది గంటల పని కోసం కార్మికులు పోరాడుతుంటే పోలీసు కాల్పులు బాంబు దాడులు నాయకుల ఉరితీతలతో ఎరుపెక్కిన ఎర్రజెండా విశ్వవ్యాప్తంగా ప్రతిఘటన పోరాటాలు తీవ్రం చేసింది. ఎనిమిది గంటల పని దినం సాధించుకున్నది. పని గంటలు తగ్గింపు కోసం చేసే పోరాటం నిజమైన వర్గ పోరాటం అని ఆనాడు కార్ల్ మార్క్స్ నొక్కి చెప్పారు. అందుకే పెట్టుబడి దారి వర్గం ఆనాటి నుండి ఈనాటి వరకు పని గంటలు పెంచి కార్మికుల శ్రమను దోచుకొని దోచుకుని లాభాలు గడించాలని ఆశపడుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వారానికి ఐదు రోజులు పని గంటలు. రోజుకు 7 గంటల పని అమలులో ఉంది. దీనికి భిన్నంగా మన దేశంలో 12 గంటల పని దినం ఉండాలని డిమాండ్ ముందుకు తెస్తున్నారు. కాబట్టి కార్మిక లోకమంతా ఏకం కావాలని కోరుచున్నాను. బ్రాంచ్ మేనేజర్ చండీశ్వర్ మాట్లాడుతూ ఎంతో మంది రక్తం చిందిస్తే గాని ఈరోజు ఈ మేడే జరుపుకుంటున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సూరజ్, రాఘవేంద్ర, శివశంకర్, కృష్ణ చైతన్య, సుదర్శన్ శెట్టి పాల్గొన్నారు.

## నేర చరితగలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇచ్చిన త్రీటౌన్ సిఐ

న్యూస్ కొండపాక మే 1 వుదయం ప్రతినిధి



గత కొన్ని ఏళ్లుగా నేర చరిత కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి ప్రవర్తనలో మార్పులు తీసుకురావలసిందిగా సిపి అనురాధ ఆదేశాలు జారీ చేయగా గురువారం రోజుసిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేడి, డిసి, రౌడీ సస్పెక్ట్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ . ఈ సందర్భంగా వారితో సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాదం కలిగించిన,సివిల్ తగాదాల్లో తల దూర్చి రౌడీయిజం గుండాయిజం చేస్తే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవలసి ఉంటుందన్నారు. సంఘంలో ప్రతి వ్యక్తికి సరైన మార్గంలో జీవించే హక్కు ఉన్నందున ఎదుటివారికి ఎలాంటి హాని తలపెట్టకుండా సత్ప్రవర్తనతో మెలుగుతూ, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని హితవు పలికాడు. గతంలో తెలిసో, తెలియకో కొన్ని పొరపాట్లు చేసి ఉన్నందున ప్రస్తుతం మీ ప్రవర్తనలో మంచి మార్పులు వచ్చి ఉంటేగనక మీయొక్క హిస్టరీ షీట్స్ ను కమిషనర్ ఆదేశాల మేరకు తొలగించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సంఘంలో మంచి ప్రవర్తనతో జీవించాలని తెలిపారు. అలాకాకుండా చట్టాన్ని చేతిలోకి తీసుకొని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే గనక కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.నేర చరిత ఉన్న వాళ్ళ పైన నిరంతరం నిఘా కొనసాగుతుందని సస్పెక్ట్ ల పై హిస్టరీ షీట్స్ మెయిన్టైన్ చేస్తున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, గొడవలు, అల్లర్లు, అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని సూచించారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రయ్య, సిబ్బంది నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పెట్టుబడి ధోరణులకు అనుగుణంగా పరిశోధనలు జరగాలి

– ఐఐఎం బెంగళూరు ప్రొఫెసర్ ఎంఎస్ నరసింహన్





హైదరాబాద్, మే 1, 2025: ప్రపంచ పెట్టుబడి ధోరణులకు అనుగుణంగా పరిశోధనలు జరగాలని ముగింపు సమావేశానికి హాజరైన ఐఐఎం బెంగళూరు ప్రొఫెసర్ ఎంఎస్ నరసింహన్ తెలిపారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్ (ఐపీఈ) వార్షిక ఫైనాన్స్ సదస్సు 2025 ఏప్రిల్ 28 నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్లోని ఐపీఈ షామీర్పేట్ క్యాంపస్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా వాణిజ్య ప్రగతిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చెందుతున్న వాణిజ్య పరిణామాలను భారతదేశం వ్యూహాత్మకంగా వినియోగించుకొవాలని చెప్పారు. అప్పుడే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించవచ్చున్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డీ చెన్నప్ప మాట్లాడుతూ భారతదేశం వికసిత భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా ఆచరణాత్మక పరిశోధనలు అవసరమన్నారు. ఈ సందర్భంగా ఐపీఈ డైరెక్టర్, సదస్సు అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ స్థిరత్వం, గవర్నెన్స్ వంటి రంగాల మధ్య ఉన్న అనుబంధాలను అధ్యయనం చేయాలంటే అనుబంధ విషయాలలో సహకారపూర్వక దృక్పథాలు అవసరమన్నారు. ఈ సదస్సు ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎన్ఆర్ పరశురామన్ మాట్లాడుతూ ఫిన్టెక్ అభివృద్ధి, ప్రాథమిక ఆర్థిక సూత్రాల ప్రాముఖ్యతను వివరించారు. నూతన ఆర్థిక వ్యవస్థలో మార్పులను విశ్లేషించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఉత్సుక్ కన్సల్టింగ్ సహ వ్యవస్థాపకులు మోహిత్ మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యాలతో పాటు, నాయకులు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, గ్లోబల్ పోటీ సామర్థ్యం, సంస్థాగత సంస్కృతిని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సదస్సుకు 176 పరిశోధనా పత్రాలు వచ్చాయి. అందులో ఎంపికైన 53 పత్రాలను సమర్పించారు. ఈ పత్రాలు ఫిన్టెక్, బిహేవియరల్ ఫైనాన్స్, ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ తదితర ఆరు ముఖ్యమైన థీమ్లపై ఉన్నాయి. ఈ పత్రాలను ఐఐటీలు, ఐఐఎంలు, ప్రముఖ విశ్వవిద్యాలయాలు, బిజినెస్ స్కూల్స్కు చెందిన విద్యావేత్తలు సమర్పించారు. ఈ సదస్సును ఐపీఈ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాస మూర్తి అధ్యక్షతన, ప్రొఫెసర్ వై రామకృష్ణ కన్వీనర్గా, డాక్టర్ స్వాతి మాథుర్, డాక్టర్ పీ కల్యాణి సహ–కన్వీనర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో పరిశోధకులు, విద్యావేత్తలు, నిపుణులు వివిధ అంశాలపై చర్చించారు.

## డోర్నకల్ నియోజకవర్గంలో పదో తరగతి ఫలితాలలో మొదటి స్థానంలో సెయింట్ ఆగ్నేష్ పాఠశాల..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్:బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో మొదటి స్థానంలో డోర్నకల్ పట్టణానికి చెందిన సెయింట్ ఆగ్నేష్, పాఠశాల మొదటి స్థానం కైవసం చేసుకోవడంతో సెయింట్ ఆగ్నేష్ పాఠశాల కరస్పాండెంట్ ఆంటోనీ, ప్రిన్సిపల్ హెలెన్ రాణి, ఆధ్వర్యంలో సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు.. స్కూల్ ఆవరణలో, మొదటి స్థానంలో నిలిచిన ప్రణవి, హేమచంద్ర,.. మరియు, రెండో స్థానంలో నిలిచిన వర్షిణి,మరి కొంత మంది విద్యార్థులకు.. తల్లిదండ్రులకు సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆంటోనీ.. హెలెన్ రాణి, మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి.. పాఠశాలతో పాటు వారి తల్లిదండ్రులకు గౌరవాన్ని నిలబెట్టిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు..2024.. 2025,.. సంవత్సరం వంద శాతం ఉత్తీర్ణత సాధించిన సుమారు 28 మంది విద్యార్థులు 550, పైగా మార్కులు సాధించి డోర్నకల్ నియోజకవర్గంలో ఏడు మండలాల్లో డోర్నకల్ సెయింట్ ఆగ్నేష్ పాఠశాల,579, మార్కులతో ఇద్దరు విద్యార్థులు, మొదటి స్థానం కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు..

